భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు కొనసాగించాలి

బీఆర్ఎస్ నేతలు పువ్వాడ అజయ్, తాతా మధు, సండ్ర

పువ్వాడ అజయ్‌కుమార్ తాతా మధు సండ్ర వెంకటవీరయ్య

ఖమ్మం, మార్చి 1 : ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఆదివారం ప్రారంభంకానున్నది. ఈక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపపట్టనున్న ముస్లింలకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఖమ్మంజిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శనివారం వేర్వేరు ప్రకటనల్లో రంజాన్ ప్రారంభ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ ముస్లింల జీవితాల్లో సుఖసంతోషాలు తేవాలని ఆకాంక్షించారు. ఈ మాసంలో భక్తిప్రపత్తులు, ఏకాగ్రత, ఆత్మను క్రమపద్ధతిలో ఉంచుకుని క్రమశిక్షణతో ఉపవాస దీక్షలు కొనసాగిస్తారని పేర్కొన్నారు.

క్విజ్ పోటీల్లో గిరిజన సంక్షేమ కళాశాల విద్యార్థులు

బహుమతులు అందుకుంటున్న విద్యార్థినులు

కొణిజర్ల, మార్చి1: సైన్స్‌డే సందర్భంగా ఖమ్మం నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల ఆవరణలో జరిగిన జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో తనికెళ్లలోని గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు మొదటి బహుమతి, వన్‌మినట్ షోలో మూడోబహుమతిని సాధించారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రజిత, ఎం.నవ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కే.ఐశ్వర్యరాణి, సీజీసీ కోఆర్డినేటర్ కే.రజిని, ఎగ్జామ్ బ్రాంచ్ ఇన్‌చార్జి బీ.రాజేశ్వరి, అధ్యాపక బృందం అభినందించారు.

శ్రీగాయత్రి కళాశాలలో వీడ్కోలు సమావేశం

మాట్లాడుతున్న కూసంపూడి మధుసూదన్‌రావు

సత్తుపల్లిటౌన్, మార్చి1: సత్తుపల్లిలోని శ్రీగాయత్రి జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశాన్ని శనివారం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ కూసంపూడి మధుసూదన్‌రావు మాట్లాడుతూ విద్యతో నైపుణ్యం సాధిస్తూ గుణాత్మక విద్యను అభ్యసిస్తూ రాబోయే పరీక్షలల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జీ.వీరారెడ్డి, జీ.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సీహెచ్.సుబ్బారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వజ్ఞలో వీడ్కోలు వేడుకలు..

ఖమ్మ నగరంలోని సర్వజ్ఞ పాఠశాలలో శనివారం 10వ తరగతి విద్యార్థులు వీడ్కోల్ వేడుకలను నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ పాజిటివ్ దృక్పథంలోనే విజయం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో డైరెక్టర్ నీలిమ పాల్గొన్నారు.

విద్యార్థులు లేని పాఠశాలల సందర్శన

లక్ష్మీపురంలో పాఠశాలను తనిఖీ చేస్తున్న జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ

ఎర్రుపాలెం, మార్చి 1: కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ మండలంలో విద్యార్థులు లేని చొప్పకట్లపాలెం ప్రాథమిక పాఠశాల, లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల, కొత్తగోపారం ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. గ్రామస్తులను విచారించి విద్యార్థులు పాఠశాలకు పంపించని కారణాలను వారితో మాట్లాడి తెలుసుకున్నారు. వచ్చే విద్యాసంవత్సరం పాఠశాలలు తిరిగి ప్రారంభించడానికి కావాల్సిన అవకాశాల గురించి వివరించారు. వీరితో పాటు ఎంఈవో బీ.మురళీమోహన్‌రావు, క్లస్టర్ రిసోర్సుపర్సన్ లింగయ్య ఉన్నారు.

భవన కార్మికులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి

రఘునాథపాలెం, మార్చి 1 : లేబర్‌కార్డు కలిగిన భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి షరతుల్లేకుండా డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరబోయిన వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. 50 ఏళ్లు దాటిన కార్మికులకు రూ.5 వేలు పింఛన్, ఈఎస్ఐ కార్డుల ద్వారా ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. నాయకులు వెంకటనర్సయ్య, పసుపులేటి నర్సింహారావు, రాకేశ్, చందర్‌రావు, చారి పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానమే కావాలి

ఖమ్మం అర్బన్, మార్చి 1 : ఉద్యోగి హక్కులను కాలరాసే ఏకీకృత పెన్షన్ విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలోకి అనుమతించొద్దని, పాత పెన్షన్ విధానమే ఉద్యోగి భవిష్యత్‌కు రక్షణ ఇస్తుందని సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ అన్నారు. శనివారం కలెక్టర్‌లో యుద్ధభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌లో తలపెట్టిన యుద్ధభేరిని విజయవంతం చేయాలని కోరారు. చర్ల శ్రీనివాసరావు, గుగులోత్ మోహన్, ఎస్‌డీ ఏకే జిలాని, సంపత్, జాస్మిన్, పాల్గొన్నారు.

మృత్యుంజయస్వామి ఆలయ హుండీ లెక్కింపు

మధిర, మార్చి 1: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మధిరలోని శ్రీమృత్యుంజయస్వామి ఆలయంలో ఉత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలను శనివారం ఆలయ ఈవో జగన్మోహన్‌రావు సమక్షంలో లెక్కించారు. కానుకులు లెక్కించగా రూ.3,80,428 ఆదాయం వచ్చిందని ఈవో తెలిపారు.

WANTED TEACHERS
for the Following Positions
1st to 5th Class : Telugu-1, Hindi-1, English-1
6th to 9th Class : Telugu - 1,
Qualification : Degree and above
Gender : Male/Female
Salary : 15k to 20k
Note : Preferable for Experienced Teachers, also provide Vehicle Facility
ABHINAV HIGH SCHOOL
Pumping Well Road, KHAMMAM.
Cell : 7569845563, 9849068579
ORGAN ADS/9848011066

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

పలు కుటుంబాలను పరామర్శించిన మాజీఎమ్మెల్యే సండ్ర

వేంసూరు: బాధితులను పరామర్శిస్తున్న సండ్ర, పెనుబల్లి: మారేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర , బీఆర్ఎస్ నాయకులు

పెనుబల్లి, మార్చి1: మండలంలో మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శనివారం పర్యటించి పలుకుటుంబాలను పరామర్శించారు. మండలంలోని కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఆవిటి మారేశ్వరరావు, పాతకారాయిగూడెం గ్రామానికి చెందిన తడికమళ్ల వందనం అమ్మ తడికమళ్ల సావిత్రమ్మ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న సండ్ర వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కనగాల వెంకట్రావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, కోమటి ప్రసాద్, టీవీ.రామారావు, దొడ్డపినేని రవి, కోట ప్రభాకర్, ఆల అప్పారావు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గాదె సత్యంకు సండ్ర నివాళి

సత్తుపల్లిటౌన్, మార్చి 1: మాజీ జడ్పీటీసీ, సొసైటీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గాదే సత్యనారాయణ అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాద్‌లో మృతిచెందారు. శనివారం మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాప, సానుభూతి వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో మాజీ ఎంపీపీ దొడ్డా హైమావతిశంకర్‌రావు, మున్సిపల్ మాజీచైర్మన్ కూసంపూడి మహేశ్, బీఆర్ఎస్ నాయకులు దొడ్డ శంకర్‌రావు, కనగాల వెంకట్రావు, నరుకుళ్ల శ్రీను, గాదే సురేష్, వల్లభనేని పవన్, పార్వతి, వేణు ఉన్నారు.

వేంసూరు మండలంలో..

వేంసూరు, మార్చి1: మండలంలోని భరణిపాడు గ్రామంలో పలుకుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శనివారం పరామర్శించారు. నడ్డి వెంకటేశ్వరరావు ఇటీవల ప్రమాదానికి గురికాగా ఆయనను పరామర్శించారు. యండ్రపాటి ధర్మయ్య, పరస కృష్ణయ్యను ఇటీవల అనారోగ్యానికి గురికాగా వారిని పరామర్శించారు. ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న షేక్ బాలయ్య, షేక్ సలీంను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మందపాటి మహేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, బొంతు రామారావు, వెంకట్‌రెడ్డి, మురళీ, పరగడపు అప్పారావు, పర్స వీరయ్య, పరస మున్నయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, మా ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, రాయల సత్యనారాయణ, పుచ్చకాయల శంకర్‌రెడ్డి, దొడ్డ వెంకటకృష్ణారెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, గొర్ల ప్రభాకర్‌రెడ్డి, యర్రా రమేష్, శ్రీధర్‌బాబు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

సత్యంకు మంత్రి తుమ్మల నివాళి

సత్తుపల్లిటౌన్, మార్చి 1: సత్తుపల్లి పట్టణానికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యుడు, సొసైటీ అధ్యక్షుడు, డీసీసీబీ డైరెక్టర్ గాదె సత్యనారాయణ అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాద్‌లో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సత్తుపల్లిలో సత్యం భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాప, సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సత్యం అంత్యక్రియాల్లో పాల్గొన్నారు. తాను రాజకీయ రంగ ప్రవేశం చేసిన దగ్గర నుంచి తనకు ముఖ్య అనుచరుడిగా ఉన్న సత్యం పాడేమోసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రుణం తీర్చుకున్నారు.

21నుంచి మహిళలకు టైలరింగ్, బ్యూటీ పార్లర్‌లో ఉచిత శిక్షణ

ఖమ్మం రూరల్, మార్చి 1: గ్రామీణ ప్రాంత మహిళలకు టైలరింగ్, బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలోని వరంగల్ క్రాస్‌రోడ్డులో ఉన్న భారతీయ స్టేట్ బ్యాంక్, గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ శిక్షణ కేంద్రంలో 30 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన యువతులు ఈనెల 26వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. శిక్షణతో పాటు, యూనిఫామ్స్, ట్రైనింగ్ మెటీరియల్, టూల్ కిట్స్ అందించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు సెల్ 7842295972, 9000893352లో సంప్రదించాలని ఆయన కోరారు.

4న టెన్త్ సీఎస్, డీవోల సమావేశం

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి ఈ నెల 4వ తేదీన ఖమ్మం నగరంలోని కలెక్టరేట్ సీఎస్, డీవోలకు సమావేశం నిర్వహించనున్నట్లు డీఈవో సోమశేఖరశర్మ తెలిపారు. సీఎస్, డీవోలు, కస్టోడియన్స్, జాయింట్ కస్టోడియన్స్, సీ సెంటర్ కస్టోడియన్స్, ఎంఈవోలు హాజరుకావాలని సూచించారు.

శ్రీనిధి డిగ్రీ కళాశాలలో ఫేర్‌వెల్‌డే వేడుకలు

మాట్లాడుతున్న సీఐ మధు

మధిర, మార్చి 1: స్థానిక అభిరామ్‌పాం రిసెర్చ్‌లో మధిర శ్రీనిధి డిగ్రీ కళాశాల ఫేర్‌వెల్‌డే వేడుకలు శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యతిథిగా మధిర సీఐ మధు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు నిరంతరం చదువుతూ ఉన్నత స్థాయిలో చిన్న ఉద్యోగంతో సంతృప్తి పడకుండా ఉన్నత స్థాయి ఉద్యోగాలకు పోటీపడాలని సూచించారు. రాబోయే రోజుల్లో డిగ్రీ చదివిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, ప్రస్తుత కాలంలో పోటీపరీక్షలకు డిగ్రీ చదివిన విద్యార్థులకే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. అనంతరం విద్యార్థులు పలుసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ అనిల్‌కుమార్ నెర్రూ, ప్రిన్సిపాల్ టీ.రమేశ్, వైస్‌ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, ఏవో టీ.సాంబ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లేస్‌మెంట్‌కు శ్రీచైతన్య ఇంజినీరింగ్ విద్యార్థులు

విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు

ఖమ్మం రూరల్, మార్చి 1: మండలంలోని పొన్నెకల్‌లో గల శ్రీచతైన్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 135 మంది విద్యార్థులు ప్రీమియర్ ఎనర్జీ లిమిటెడ్ శనివారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌కు ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ మల్లెపాటి శ్రీధర్ తెలిపారు. కళాశాల డైరక్టర్ శ్రీవిద్య, మరో డైరక్టర్ సాయి గీతిక, డీన్ సుదర్శన్, ప్రిన్సిపల్ మురళీకృష్ణ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై మొదటి సంవత్సరం నుంచి తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రీమియర్ ఎనర్జీ కంపెనీ హెచ్ఆర్ రవీందర్, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తుల విశ్వాసానికి ప్రతీక కరుణగిరి

ప్రసంగిస్తున్న విశ్రాంత బిషప్

ఖమ్మం రూరల్, మార్చి 1: భక్తుల విశ్వాసానికి ప్రతీక కరుణగిరిని దివ్యక్షేత్రమని, ఈ క్షేత్రం నిర్మాణంలో తాను సైతం బాధ్యతలు తీసుకోవడం గొప్ప దైవకార్యంగా భావిస్తున్నానని విశ్రాంత పీఠాదిపతి, బిషప్ మైపాల్ అన్నారు. శనివారం కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల్లో భాగంగా డైరెక్టర్ మ్యాథ్స్ వరప్రసాద రాజు పర్యవేక్షణలో వివిధ రకాల కార్యక్రమాలు జరిగాయి. ఖమ్మం మేత్రాసం బిషప్ సగిలి ప్రకాశ్, అంతర్జాతీయ సువార్తకులు ఫాదర్ బెన్నీ స్తుతి ఆరాధన, భక్తులకు స్వస్థత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బిషప్ అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయంతరం కళాకారులు నేత్ర పర్యంగా కొనసాగాయి,

విద్యాశాఖ మినిస్టీరియల్ రాష్ట్ర ఫోరానికి ఎన్నిక

ఖమ్మం అర్బన్, మార్చి 1 : పాఠశాల విద్యాశాఖ మినిస్టీరియల్ ఫోరం రాష్ట్ర శాఖకు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా డీఈవో కార్యాలయంలో పనిచేస్తున్న ఎం.దేవేంద్రకుమార్, ఉపాధ్యక్షుడిగా ఆర్.అశోక్, ఈసీ సభ్యుడిగా ఎస్‌డీఏకే జిలాని ఎన్నికయ్యారు. వీరిని శనివారం డీఈవో కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, శ్రీధర్‌బాబు, రవిబాబు, నాగేశ్వరరావు, యూసఫ్‌షాషా, రాంబాబు, యాకుబ్ పాషా, కిషోర్, స్వర్ణలత, శ్రీదేవి, జరీనా పాల్గొన్నారు.

పైలెట్ ప్రాజెక్ట్ గ్రామంలో అర్హులందరికీ ఇండ్లు ఇవ్వాలి

ముదిగొండ, మార్చి 1: పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన ఖానాపురం గ్రామంలోని అర్హులైన అందరికీ ఇల్లు ఇవ్వాలని తహసీల్దార్‌కు శనివారం ఖానాపురం గ్రామస్తులు వినతిపత్రం అందించారు. జనవరి 26న నిర్వహించిన గ్రామ సభలో 107 మందికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంజూరు పత్రాలు ఇచ్చారన్నారు. అధికారులు ఎవరికీ తెలియకుండా పలుమార్లు సర్వే చేసి ప్రస్తుతం 17 మందికి మాత్రమే ఇళ్లు ఇస్తామని చెపుతున్నారని అన్నారు. మంజూరు పత్రాలు ఇచ్చిన ప్రతిఒక్కరికీ ఇళ్లు ఇవ్వాలని ఆ వినతి పత్రంలో కోరారు.

'నిరుద్యోగ భృతి ఇచ్చేది ఎన్నడో'

కారేపల్లి, మార్చి 1: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, అధికారం చేపట్టగానే దాని అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపించడం లేదని బీఆర్ఎస్ నాయకులు, దిశా కమిటీ మాజీ సభ్యుడు లకావత్ లక్ష్మణ్ అన్నారు. శనివారం ఆయన కారేపల్లిలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారం చేపట్టి ఏడాది పూర్తయినా పరిపాలనను సజావుగా సాగించకపోవటం దురదృష్టకరమన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో నిరుద్యోగులపై చర్చించి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు.

తీర్థాల జాతర ఆదాయం@ రూ41.36లక్షలు

ఖమ్మం రూరల్, మార్చి 1: ఫిబ్రవరి 25 నుంచి మార్చి 1వ తేదీ వరకు జరిగిన మండలంలోని తీర్థాల జాతరకు వివిధ రూపాలలో మొత్తం రూ.41,36,037 ఆదాయం వచ్చిందని ఆలయం ఈవో ఎన్ శేషయ్య తెలిపారు. శనివారం జాతర హుండి ఆదాయంతో పాటు వివిధ రూపాలలో వచ్చిన ఆదాయాన్ని ఈవో, ఎస్సై సురేందర్‌రెడ్డి, , ఎంపీఓ శ్రీదేవి, రెవెన్యూ అధికారి వసంత,పాలకమండలి సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో లెక్కించారు. కొబ్బరికాయలు, పూజా సామగ్రి, లడ్డు ప్రసాదం, జాయింట్ వీల్, కొబ్బరి చిప్పలు వేలం ద్వారా రూ. 19.33,లక్షలు, పూజ రుసుము ద్వారా రూ 15,73,700, కల్యాణం కట్నకానుకల ద్వారా రూ.3,200తో పాటు హుండీల ద్వారా మరో రూ 6,26,197 ఆదాయం వచ్చిందని తెలిపారు.

కోటిలింగాల జాతర ఆదాయం రూ.3.56 లక్షలు

కారేపల్లి,మార్చి 1: మండలంలోని కోటిలింగాలలో మూడు రోజులపాటు జరిగిన కోటిలింగాల జాతర ఆదాయం రూ.3.56 లక్షలు వచ్చిందని ఆలయ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సారీ అమ్మా.. చనిపోతున్నా..

పాన్నెకల్‌లో ఉరి వేసుకొని యువతి ఆత్మహత్య

ఖమ్మం రూరల్, మార్చి 1 : 'సారీ అమ్మా చనిపోతున్నా. నన్ను క్షమించు' అంటూ ఓ యువతి సెల్ఫీ వీడియో విడుదల చేసిన కొద్దిసేపటికే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడుంది. ఈ ఘటన ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం నగరానికి చెందిన కల్యాణి(కావ్య)(24) టీవీ డ్యాన్స్ రియాలిటీ షోడీలో డ్యాన్సర్‌గా పాల్గొన్నది. ఈ క్రమంలో రమణగుట్ట ప్రాంతానికి చెందిన అభిలాష్ అనే మరో డ్యాన్సర్‌తో కల్యాణికి పరిచయం ఏర్పడింది. ఐదేళ్లుగా ప్రేమించుకున్న వారిద్దరూ పెళ్లి కూడా చేసుకున్నారు. అయితే నాలుగు రోజుల క్రితం అభిలాష్ తన అమ్మమ్మ స్వగ్రామమైన పొన్నెకల్‌కు కల్యాణిని తీసుకొచ్చాడు. తాను మరో అమ్మాయిని ప్రేమించానని, ఆమెను పెళ్లి చేసుకుంటానని, నువ్వు వెళ్లిపోవాలని అభిలాష్.. కల్యాణికి చెప్పాడు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన కల్యాణి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. 'నా చావుకు కారణం అభిలాష్, నన్ను మోసం చేశాడు. సారీ అమ్మా చనిపోతున్నా. నన్ను క్షమించు' అని అంతకు ముందు తీసుకున్న సెల్ఫీ వీడియోలో పేర్కొంది. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత కొద్దిసేపటికే అభిలాష్ ఖమ్మం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయినట్లు సమాచారం. ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకొని రైతు ఆత్మహత్య

పంట దిగుబడి రాక, అప్పులు తీర్చే మార్గం లేక బలవన్మరణం

తుపాకుల అగ్గిరాముడు(ఫైల్)

మధిర (చింతకాని), మార్చి 1 : సాగు చేసిన మిర్చి పంట దిగుబడి రాక.. ఎంతో కొంత చేతికొచ్చిన పంటకు గిట్టుబాటు ధర లేక.. పంట కోసం తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేక మనస్తాపం చెందిన ఓ రైతు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, బంధువుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన తుపాకుల అగ్గిరాముడు(40) కొన్నేళ్లుగా తన సొంత భూమితోపాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకొని వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నాడు. అయితే ఈ ఏడాది మూడెకరాల్లో మిర్చి సాగు చేయగా ఆశించిన దిగుబడి రాకపోవడం, గిట్టుబాటు ధర లభించకపోవడంతో తీవ్రంగా నష్టపోయాడు. పంటల సాగు కోసం చేసిన అప్పు రూ.5 లక్షలు, వాటికి సంబంధించిన వడ్డీ ఎలా తీర్చాలని నెల రోజులుగా తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. శుక్రవారం రాత్రి భార్య, పిల్లలతో కలిసి భోజనం చేసి పడుకున్నాడు. అర్ధరాత్రి సమయంలో అగ్గిరాముడు ఇంటి వెనుక ఉన్న షెడ్డు వద్దకు వెళ్లి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు బోరున విలపిస్తుండడంతో స్థానికులు అక్కడికి చేరుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో చింతకాని ఎస్సై నాగుల్ మీరా ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు అగ్గిరాముడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

కవిరాజ్‌నగర్‌లో చోరీ

రఘునాథపాలెం, మార్చి 1 : ఖమ్మం కవిరాజ్‌నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. రూ.30 లక్షల బంగారు వస్తువులను ఎత్తుకెళ్లారు. సీఐ భానుప్రకాశ్ తెలిపిన ప్రకారం.. కవిరాజ్‌నగర్‌కు చెందిన రిటైర్డ్ టీచర్ శ్రీనివాసరావు ఇటీవల కుటుంబంతో సహా హైదరాబాద్‌లోని బంధువుల ఇంటికి వెళ్లారు. శనివారం ఉదయం ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించిన స్థానికులు శ్రీనివాసరావుకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఖానాపురం హవేలీ సీఐ భానుప్రకాశ్ చోరీ జరిగిన ఇంటిని సందర్శించి పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రంగంలోకి దింపి వివరాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ట్రాక్టర్ కింద పడి బాలుడి మృతి

నల్లగట్టు రోహిత్ (ఫైల్)

తిరుమలాయపాలెం, మార్చి 1: మండలంలోని ముజాహితిపురంలో శనివారం ఓ బాలుడు ట్రాక్టర్ కిందపడి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగట్టు ఉపేందర్ కుమారుడు రోహిత్(6) తమ ఇంటి ఎదురుగా ఆగిఉన్న ట్రాక్టర్ ఎక్కి డ్రైవర్ సీట్లో కూర్చొని ఇంజన్ తాళాలు తిప్పాడు. ట్రాక్టర్ స్టార్ట్ అయిపోవడంతో భయపడిన రోహిత్ కిందికి దూకడంతో ట్రాక్టర్ టైర్ కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. రోహిత్‌ను వెంటనే తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీష్ తెలిపారు.

ఘనంగా శ్రీచైతన్య గ్లోబల్ విస్తా వార్షికోత్సవం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్మన్ శ్రీధర్

ఖమ్మం అర్బన్, మార్చి 1 : ఖమ్మం నగరంలోని శ్రీచైతన్య గ్లోబల్ విస్తా పాఠశాల మొదటి వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి ప్రసంగించారు. ఆరు ఫ్యూచర్ పాత్‌వేస్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో బోధన సాగుతుందన్నారు. జాతీయస్థాయి పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర